## ప్రజావాణి దరఖాస్తులను అధికారుల సమన్వయంతో పరిష్కరిస్తాం : సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల



కాగజ్ నగర్,సెప్టెంబర్ 30,(వుదయం ప్రతినిది) : ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత అధికారుల సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల అన్నారు. సోమవారం జిల్లాలోని కాగజ్ నగర్ డివిజన్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అర్జీదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం పై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. భూమి విషయాలకు సంబంధించి 34, పెన్షన్లకు సంబంధించి 18, ఆహార భద్రత కార్డుకు సంబంధించి 1, 18 ఇతర అంశాలకు సంబంధించి దరఖాస్తులు రాగా మొత్తం 71 దరఖాస్తులను అర్జీదారుల నుండి స్వీకరించడం జరిగింది తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే.



కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 30, (వుదయం జిల్లా ప్రతినిధి):తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పేద బిడ్డల పెళ్లిల కోసం ఉన్నతంగా ఆలోచించి మహోత్తరమైన కళ్యాణ లక్ష్మి అనే పథకాన్ని తీసుకువచ్చారని. ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు .సోమవారం ఆసిఫాబాద్ నియోజకవర్గం లోని క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కళ్యాణ లక్ష్మి చెక్కున పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆమె మాట్లాడారు. కళ్యాణ లక్ష్మి ద్వారా ఎంతోమంది పేద కుటుంబాలకు ఆర్థికంగా కొంత ఉపశమనం ఉంటుందని అన్నారు. కెసిఆర్ ఆలోచనతో కళ్యాణ లక్ష్మి పథకం 50వేలతో మొదలై క్రమేపి 75 వేల నుంచి లక్ష 116 లు చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో 6 గ్యారంటీలలో భాగంగా కళ్యాణ్ లక్ష్మి పథకం కింద లక్ష 116 లతోపాటు తులం బంగారం ఇస్తానని చెప్పారని వెంటనే దానిని లబ్ధిదారులందరికి అందించాలని ఆమె డిమాండ్ చేశారు. అలాగే డిసెంబర్ 9 తర్వాత పెళ్ళిళ్ళు చేసుకున్న వారందరికీ ఈ పథకం కింద తులం బంగారం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజాప్రతిని నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలి

**ఉపాధ్యాయ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి:**

**తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయినపల్లి ప్రసాదరావు**




ధర్మపురి, సెప్టెంబర్ 30 (వుదయం విలేఖరి): కాంట్రి బ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని అపిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయినపల్లి ప్రసాదరావు పేర్కొన్నారు. సోమవారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ధర్మపురి మండల శాఖ ఆధ్వర్యంలో నేరెళ్ల తుమ్మెనాల , తిమ్మాపూర్,రాయపట్నం తదితర గ్రామాల్లోని ప్రభుత్వ ప్రాథమిక ,ఉన్నత పాఠశాలలో తపస్ సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టడం నిర్వహించారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బోయినపల్లి ప్రసాదరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పెండింగ్లో ఉన్న డి.ఏ లను సత్వరమే మంజూరు చేయాలని ,ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 25 ను సవరణ చేయాలని , ఏకోపాధ్యాయ పాఠశాలలో కనీసం ముగ్గురు ఉపాధ్యాయులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రమోషన్లను నెలవారిగా చేపట్టాలని ప్రభుత్వానికి సూచించారు.ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలని అదేవిధంగా 317 జి ఓ ద్వారా నష్టపోయిన ప్రభుత్వ ఉద్యోగులకు న్యాయం చేసి వారికి స్థానిక ప్రదేశాల్లోనే వారికి ఉద్యోగాలను కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బండి మహేష్ జిల్లా కార్యదర్శి కాశెట్టి రమేష్ ,మండల అధ్యక్షుడు కాశెట్టి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చిన డీలర్లు




గద్వాల సెప్టెంబర్ 30 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా రేషన్ షాప్ డీలర్లు వారి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ బి.ఎమ్.సంతోష్ కు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా జీతం ప్రకటించాలని, క్వింటాకు కమిషన్ 300 రూపాయలు పెంచాలని, 10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యము, హెల్త్ కార్డులు జారీ చేయాలని, డీలర్ చనిపోతే 50వేల రూపాయలు దహన సంస్కారాలకు ఇవ్వాలని, కరోనా తో చనిపోయిన డీలర్ల కుటుంబ సభ్యులకు

ఎటువంటి షరతులు లేకుండా డీలర్ షిప్ ఇవ్వాలని, ప్రభుత్వ స్థలంలో రేషన్ షాపులు నిర్వహించుటకు స్థలం కేటాయించాలని, ఇతర నాణ్యమైన నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని డీలర్లు పాల్గొన్నారు.

# డీఎస్సీలో సత్తా చాటిన యువత









బెజ్జూర్ సెప్టెంబర్ 30, (వుదయం ప్రతినిధి )తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం డీఎస్సీ 20 24 ఫలితాలను విడుదల చేశారు.

దీంతో కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూరు మండలానికి చెందిన పలువురు యువకులు ర్యాంక్ సాధించారు. మండలంలోని పాపన్నపేట గ్రామానికి చెందిన తుమ్మిడే కమలాకర్ స్కూల్ అసిస్టెంట్ సోషల్ విభాగంలో 81. 10 మార్కులు సాధించి కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచారు. అదేవిధంగా చిన్న సిద్ధాపూర్ గ్రామానికి చెందిన రాకిరే గణపతి స్కూల్ అసిస్టెంట్ సోషల్ విభాగంలో 74 :23 ర్యాంకు సాధించి జిల్లాలో 17వ స్థానంలో నిలిచారు. ముంజంపల్లి గ్రామానికి చెందిన డబ్బుల మురళి ,డబ్బుల సురేందర్ సలుగు పల్లి గ్రామానికి చెందిన కొప్పుల రాజకుమార్ డిఎస్సీలో ర్యాంకు సాధించి ఉపాధ్యాయ ఉద్యోగం పొందనున్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే మారుమూల జిల్లాలోని మారుమూల మండలం బెజ్జూర్ నుండి పేద నిరుద్యోగ యువత ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించడంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు లతోపాటు పలువురు వారికి అభినందనలు తెలిపారు.

## జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు : జిల్లా ఎస్పీ.

**ముందస్తు అనుమతి లేకుండా ప్రజా బహిరంగ కార్యక్రమాలు, సభలు, ర్యాలీలు నిషేధం.**

**అక్టోబర్ నెల 1 వ తేదీ నుంచి 31 వరకు జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ నిబంధనలు వర్తిస్తాయి.**

**ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు.**

**జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు.**



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సెప్టెంబర్ 30 (వుదయం జిల్లా ప్రతినిధి ) :శాంతిభద్రతల దృష్ట్యా, జిల్లా వ్యాప్తంగా ప్రశాంత వాతావరణ పరిస్థితులను మరింత సవ్యంగా కొనసాగించడానికి అక్టోబర్ నెల నెల 1 వ తేదీ నుండి 31 వ తేది వరకు జిల్లా అంతటా 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం నాడు జిల్లా పోలీసు కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేస్తూ వివరాలు వెల్లడించారు. 30 పోలీస్ యాక్ట్-1861 అమల్లో ఉన్నందున జిల్లాలో డిఎస్పి లేదా ఆపైపోలీస్ ఉన్నతాధికారుల నుండి ముందస్తు అనుమతి లేకుండా ఏలాంటి ప్రజా సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, బహిరంగ సభలు, తదితర ప్రజలు గుమికూడి ఉండేవిధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. నిషేధిత ఆయుధాలు, దురుద్దేశంతో నేరాలకు ఉసి కోలిపే ఎటువంటి ఆయుధాలు కల్గిఉండరాదని తెలిపారు.ప్రజా జనజీవనానికి ఇబ్బంది, చిరాకు కల్గించేందుకు దారితీసే ఇబ్బందికర ప్రజా సమావేశాలు, జన సమూహం అలాంటివి పూర్తిగా నిషేధం అన్నారు.చట్టపరమైన జారీచేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే 30 పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం శిక్షార్హులు అవుతారని సూచించారు. నిషేధంలో ఉన్న నిబంధనలను తప్పనిసరిగా అందరూ పాటించాలన్నారు. ఏలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తుగా దరఖాస్తు చేసుకొని అనుమతులు తీసుకోవాలని సూచించారు. 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నందున ఎటువంటి అనుమతులు లేని ర్యాలీలు నిర్వహించిన వారిపై కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# కలెక్టర్,ఎస్పిని కలిసిన బోడ స్వామి



నల్గొండ సెప్టెంబర్ 30(వుదయం ప్రతినిధి): నల్లగొండ జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి,ఎస్పీ శరత్ చంద్ర పవార్ లని ఎస్సీ సెల్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు బోడ స్వామి జిల్లా అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన సందర్భంగా మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ డిపార్ట్మెంట్ నలగొండ జిల్లా కమిటీ సభ్యులుజిల్లా అధికార ప్రతినిధి పెరికి ఆంజనేయులు జిల్లా ఉపాధ్యక్షులు బోడ ప్రభాకర్,జిల్లా నాయకులు పెరికే చిట్టి,కుడుతల నాగరాజు,నల్గొండ పట్టణ అధ్యక్షులు చిరుమర్తి శ్రీను తదితరులు పాల్గొనడం జరిగింది.

### గిరిజన విద్యార్థి మళోత్ నరేష్ డీఎస్సి లో స్కూల్ అసిస్టెంట్,ఎస్జిటీ రెండు విభాగాల్లో జిల్లా మొదటి స్థానం.




బయ్యారం(వుదయం ప్రతినిధి)సెప్టెంబర్ 30.బయ్యారం మండలంలోని కస్థూరీ నగరం పంచాయతీ పరిదిలో గిరిజన విద్యార్థి కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని నిరూపించాడు, రెండు కేటగిరిలలో ఉద్యోగ అవకాశం పొందాడు.వివరాల్లోకి వెలితే మళోత్ నరేష్ మహబూబాబాద్ జిల్లాలో స్కూల్ అసిస్టెంట్ సోషల్ స్టడీస్ జిల్లా ఫస్ట్ ర్యాంక్ ను ,అదేవిధంగా సెకండరీ గ్రేడ్ టీచర్ జిల్లా ఎస్టీ క్యాటగిరి ఫస్ట్ ర్యాంక్ ను కైవసం చేసుకున్నట్లు తెలిపారు .1నుండి 7వ తరగతి వరకు కస్తురినగరంలో 8 నుండి 10 వరకు ఇల్లందు మండలం బొజ్జాయిగూడెం ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో,ఇంటర్ విజయవాడ శ్రీ చైతన్య కాలేజీ డి ఇడి – సిటిఈ భద్రాచలంలో డిగ్రీ, ఉస్మానియా యూనివర్సిటీ (నిజాం కాలేజీ)లో,బీఈడి కాకతీయ యూనివర్సిటీ డిఆర్ఎస్ కాలేజీ (తొర్రూరు)లో చదివి 2024 డీఎస్సి రెండు విభాగల్లో ఉద్యోగం రావడంతో సురేష్ కు పలువురు అభినంధనలు తెలిపారు.

# సామాజిక సేవకుడు రమేష్ సేవలు అభినందనీయం

**: సీఐ రామ్ నర్సింహారెడ్డి**

**సామాజిక మిత్రుల ఔదార్యం**

**నిరుపేద విద్యార్థుల ఉన్నత చదువులకు చేయూత**

**రమేష్ ఉన్నత చదువులకు 1.53లక్షలు విరాళాలు**



ధర్మపురి,సెప్టెంబర్ 30(వుదయం విలేఖరి): ఆపదలో ఉన్న వారికి ఆపద్బాంధవుడిగా, నిరుపేద విద్యార్థులకు చేయూతనందిస్తూ సమాజం కోసం పనిచేస్తున్న సామాజిక సేవకులు రేణిగుంట రమేష్ సేవలు అభినందనీయమని ధర్మపురి సిఐ రామ్ నర్సింహారెడ్డి ఎస్ఐ మహేష్ లు పేర్కొన్నారు.ఒక వైపు భర్త మరణం, మరో వైపు పేదరికంతో సంసారా న్ని సాగిస్తూ తన ముగ్గురు పిల్లలను ఉన్నత చదువు లు చదివించడం కోసం ఇబ్బంది పడుతున్న నిరుపేద మహిళ కుటుంబానికి ఫేస్ బుక్ మిత్రుల ద్వారా 1.53 లక్షలు విరాళాలు అందించారు సామాజిక సేవకులు రమేష్.వివరాల్లోకి వెళితే ధర్మపురి నియో జక వర్గం, వెల్గటూర్ మండలంలోని రాజారాం పల్లె గ్రామానికి చెందిన దర్శనాల జమున , రాజేష్ దంపతులకు ఇద్దరు కుమారులు, ఓ కుమారుడు ఉన్నారు. భర్త మరణించడంతో జమున కూలి పని చేస్తూ ముగ్గురు పిల్లల్ని చదివిస్తుంది.తమ ముగ్గురు పిల్లలు చదువుల్లో రానిస్తున్నప్పటికీ పేదరికం తో ఇబ్బందులు పడుతున్నారు. కూతురు ఎంబీబిఎస్ మూడవ సంవత్స రం చదువుతుండగా, పెద్ద కుమారుడు ఎం బి ఏ ఫైనల్ ఇయర్ చదువుతున్నా డు. అలాగే చిన్న కుమారుడు బి టెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. వీరికి ఆయా కోర్సుల్లో కన్వీనర్ కోటా లో సీట్ లభించినప్పటికీ హాస్టల్ ఫీజు, బుక్స్ కొనడంలో భారంగా మారింది.వీరి దీనస్థితిని తెలుసుకున్న ధర్మపురికి చెందిన సామాజిక సేవకులు రేణికుంట రమేష్ స్పందించి సదరు పేద విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం సాయం అందించాలని సెప్టెంబర్ 3 న సామజిక మాధ్యమంలో పోస్ట్ చేశాడు.దాంతో తన మిత్రులైన ఎన్నారైలు స్పందించి జమున బ్యాంక్ ఖాతాలు రూ.1.53 లక్షలు విరాళాలు అందించారు.వాటిలో ప్రస్తుత ఖర్చుల కోసం కొంత మొత్తాన్ని స్థానిక సిఐ రాం నర్సింహరెడ్డి చేతుల మీదుగా జమునకు ఇప్పించాడు.మిగతా డబ్బులు ఆమె ఖాతాలో నిల్వ ఉన్నట్లు రమేష్ తెలిపాడు.సిఐ వెంట ఎస్సై మహేష్,యూనియన్ బ్యాంక్ మేనేజర్ అషిష్ ఉన్నారు.

# ధర్మపురిలో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బొడ్డెమ్మ వేడుకలు

**పూర్వీకుల నుండి ఆచారంగా వస్తున్న బొడ్డెమ్మ వేడుకలు**

**కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారం బొడ్డెమ్మ**







ధర్మపురి,సెప్టెంబర్30(వుదయం విలేఖరి ): పట్టణ%శీ%లో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే బొడ్డెమ్మ వేడుకలకు ప్రత్యేకత ఉంటుందని గంగపుత్ర సంఘం నాయకులు పేర్కొన్నారు. అనాదిగా పూర్వీకుల నుండి వస్తున్న ఆచారం మేరకు బొడ్డెమ్మ వేడుకలను నియమనిష్ఠ లతో నిర్వహిస్తారని అన్నారు. సోమవారం పట్టణంలోని గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బొడ్డెమ్మ పేర్చే విధానం లో మహిళలు ఎంతో నిష్ఠతో ఉపవాస దీక్షతో రకరకాల పుష్పాలతో పేర్చడం జరుగుతుం దని వివరించారు. ఈ బొడ్డెమ్మ ను తలపై స్వీకరించే స్త్రీలు పెళ్లి కాని వారికి మాత్రమే ఎత్తడం జరుగు తుందని వారు పేర్కొన్నా రు. అలా ఎత్తిన మహిళ కు సంవత్సరం వెళ్లే లోపు పెళ్లి జరుగుతుందని వారి పూర్వీకుల నుండి అలానే ఆనవాయితీగా వస్తోందని వారు వివరించారు. బొడ్డెమ్మ పై పెట్టె గౌరమ్మ ను పిల్లలు కానీ మహిళలు ప్రసాదంగా స్వీక రిస్తే తప్పక పిల్లలు కలుగుతారని గంగపుత్ర మహిళల యొక్క ప్రగాఢ విశ్వాసం. వీళ్ళు నిర్వహించుకొనే ఈ బొడ్డెమ్మ వేడుకలకు సుదూర ప్రాంతాల్లో స్థిరపడిన గంగపుత్ర కుటుంబాలకు చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై అంగరంగ వైభవంగా నిర్వహించుకొంటారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పితృ అమావాస్య కు వారం రోజుల ముందు ఏర్పాటు చేసుకొని నిర్వహించుకొవడం జరుగుతుం దని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సంగి సతెమ్మ, మహిళా కౌన్సిలర్ లు వేముల.నాగలక్ష్మి గరిగే ఆరుణ, జక్కు పద్మ, గంగపుత్ర మహిళా సభ్యులు గడప గంగమ్మ, గజ్జి రాధ, నర్మల పోసమ్మ, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# ప్రజలకు రక్షిత మంచినీరు, పారిశుద్ధ్యం, ప్రభుత్వ సంస్థల నిర్వహణపై చేయాల్సిన బాధ్యత ప్రతి అధికారి తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి



నల్గొండ సెప్టెంబర్ 30(వుదయం ప్రతినిధి): గ్రామాలలో ప్రజలకు రక్షిత మంచినీరు, పారిశుద్ధ్యం, ప్రభుత్వ సంస్థల నిర్వహణపై చేయాల్సిన బాధ్యత జిల్లాస్థాయి మొదలుకొని ,గ్రామ స్థాయి అధికారుల వరకు ఉందని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. గ్రామాలలో శానిటేషన్ కార్యక్రమాన్ని మండల ప్రత్యేక అధికారులు రెగ్యులర్ గా నిర్వహించే లా చూడాలని, వచ్చేవారం సానిటేషన్ తో పాటు, మొక్కల పై ఆడిట్ నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. గ్రామాలలో నూటికి నూరు శాతం పని జరిగేలా మండల ప్రత్యేక అధికారులు పనిచేయాలని ,బాగా పనిచేస్తున్న వారికి చేయూతగా తామంటామని తెలిపారు. పల్లె ప్రకృతి వనాలు ,ప్రభుత్వ సంస్థలు, రహదారులకు ఇరువైపులా అన్నిటిలో తప్పనిసరిగా మొక్కలు ఉండాలని, శానిటేషన్ తో పాటు, పిచ్చి మొక్కలు తొలగించాలని, అలాగే వనమహోత్సవంకింద చేపట్టిన మొక్కలు పెరగాలని అన్నారు. ఆశ వర్కర్లు గ్రామాల్లో సక్రమంగా పనిచేయాలని, జ్వరాలు వచ్చినప్పుడు తనిఖీ చేసి మందులు ఇవ్వడమే కాకుండా, ప్రసవాలపై దృష్టి సారించాలన్నారు. పై అన్ని అంశాలన్నిటిపై వచ్చేవారం నాటికి స్పష్టమైన మార్పు రావాలన్నారు. గ్రామస్థాయిలో గ్రామస్థాయి అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా గ్రామాలలో పనిచేయాలని, విధులకు దుమ్మా కొడితే సహించేది లేదని హెచ్చరించారు. అలాగే రక్షిత మంచినీటి సరఫరా, పారిశుధ్యం, ప్రభుత్వ సంస్థల నిర్వహణ సక్రమంగా ఉండాలని అన్నారు. ఈ విషయంలో ఎవరు నిర్లక్ష్యం వహించినా సహించమని హెచ్చరించారు. ప్రజా ఫిర్యాదుల స్వీకరణలో భాగంగా న్యాయబద్ధంగా ఉన్న ఫిర్యాదులను అప్పటికప్పుడే పరిష్కరించాలని, మండల ప్రత్యేక అధికారులు తప్పనిసరిగా వారంలో ఒకసారి వారికి కేటాయించిన మండలాలకు వెళ్లాలని చెప్పారు. ప్రత్యేక అధికారులు జిల్లా, మండల స్థాయి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చేవారం మండల స్థాయి పిటిషన్లపై ఆర్డీవోలతో సమీక్షిస్తానని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డు ఉన్నట్టుగానే, ప్రతి కుటుంబానికి ఒక డిజిటల్ కార్డు ఇవ్వాలన్న ప్రభుత్వం పైలెట్ పద్ధతిన అమలు చేసేందుకు ఉద్దేశించిన కుటుంబ డిజిటల్ కార్డు వివరాల సేకరణ పై జిల్లా అధికారులు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ చెప్పారు. ఈ సోమవారం (74 )మంది ఫిర్యాదుదారులు వారి ఫిర్యాదులను సమర్పించారు. ఆదనపు కలెక్టర్ జే .శ్రీనివాస్
మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డి ఎఫ్ ఓ రాజశేఖర్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్ తదితరులు ఈ కార్యక్రమాలకు హాజరయ్యారు.

# ఉత్సవాలకు ప్రతిష్ట భద్రత ఏర్పాటు చేయాలి

## : జిల్లా ఎస్పీ.

**జిల్లావ్యాప్తంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఆటోలకు ప్రత్యేకగుర్తింపు నెంబర్.**

**ప్రతిక్షణం అప్రమత్తంగా ఉంటూ విధులను నిర్వర్తించాలి.**

**గ్రామాలను సందర్శిస్తూ ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరుచుకోవాలి.**

**పోలీస్ స్టేషన్ పరిసరాలు, ఆవరణ శుభ్రంగాను, రికార్డుల నిర్వహణ పక్కాగా నిర్వహించాలి.**

**జిల్లాలో అక్రమ కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపాలి.**

**నెలవారి నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు.**





కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సెప్టెంబర్ 30 (వుదయం జిల్లా ప్రతినిధి ): రానున్న దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు మరియు కొమురం భీం వర్ధంతి వేడుకలకు ప్రతిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడాలని జిల్లా శ్రీనివాసరావు ఎస్పీ తెలియజేశారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు గల సమావేశ మందిరంలో జిల్లా పోలీసు అధికారులతో నెల వారి నేర సమీక్ష సమావేశాన్ని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రానున్న దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు, ఆదివాసుల ఆరాధ్య దైవం కొమరం భీమ్ వర్ధంతి వేడుకలకు ప్రతిష్టమైన బందోబస్త్ ఏర్పాటు చేయాలని , ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.జిల్లా వ్యాప్తంగా ఏదైనా శాంతి భద్రతల సమస్య తలెత్తినప్పుడు త్వరితగతిన సంఘటన స్థలాలకు చేరుకునేలా పూర్తి సంసిద్ధతో సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జిల్లా ప్రజలతో పోలీసులకు ఉన్న సత్సంబంధాలను కొనసాగిస్తూ తరచూ గ్రామాలను సందర్శిస్తూ, గ్రామ ప్రజలతో, యువతతో ఉన్న సత్సంబంధాలను మరింత మెరుగుపరుచుకోవాలని సూచించారు.

జిల్లావ్యాప్తంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి ఆటోలకు ఒక ప్రత్యేక యూనిక్ నెంబర్ను అలాట్ చేయాలని, ఆ నెంబర్ ఆటోకు నాలుగు వైపులా క్లియర్ గా కనబడేలా అంటించాలని, ఆ నెంబర్ ద్వారా ఆటో మరియు ఆటో డ్రైవర్ కు సంబంధించిన పూర్తి వివరాలు పోలీసులకు తెలిసేలా ఏర్పాటు చేయాలని , దీని ద్వారా ఏదైనా సమస్య ఎదురైనప్పుడు ఆ వాహనానికి సంబంధించిన పూర్తి వివరాలు వీలైనంత తొందరగా పోలీస్ వారికి మరియు ప్రజలకు తెలియడానికి ఉపయోగపడుతుందని తెలియజేశారు.పోలీస్ స్టేషన్ల వారిగా సిబ్బంది అందరికీ ప్రతివారం పోలీసు కవాతు, లాటి యొక్క ఉపయోగంపై, అత్యవసర సమయంలో స్పందించే విషయాలపై శిక్షణను అందించాలని సూచించారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న పెండింగ్ కేసులు వాటి ప్రస్తుత స్థితిగతులపై అధికారులను అడిగి తెలుసుకునారు. ముఖ్యంగా గంజాయి కేసులు, రౌడీ షీట్లు, సస్పెక్ట్ షీట్లు, బైండోవర్లు, ఎస్సీ ఎస్టీ కేసులు, పోక్సో కేసులు, దొంగతనాలు, మహిళలపై జరుగు నేరాలు, ఎన్ బి డబ్ల్యూ వారింట్లపై, అధికారుల వద్ద ఉన్న ఎంక్వయిరీ రిపోర్ట్ ల వివరణ ఇలాంటి అంశాలపై పోలీస్ స్టేషన్లో వారిగా సవివరంగా చర్చించారు. పెండింగ్లో ఉన్న కేసులను వీలైనంత తొందరగా పూర్తి చేయాలని తెలియజేశారు. పోలీసు వాహనాలను ఎప్పటికప్పుడు సర్వీసింగ్లు నిర్వహిస్తూ ఉండాలని, ఎలాంటి సమస్యలు తలెత్తకుండా వాహనాలను జాగ్రత్తగా వాడుకోవాలని సూచించారు.అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా ఎటువంటి అక్రమ కార్యకలాపాలకు చోటు ఇవ్వకూడదని ముఖ్యంగా అక్రమ గంజాయి రవాణా, అక్రమ పశువుల రవాణా, పేకాట, గ్యాంబ్లింగ్, మట్కా, గుట్కా మరియు ఇతర నిషేధిత ఎటువంటి అక్రమ కార్యకలాపాలను జరగకుండా ప్రతిష్టమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిసరాలు, ఆవరణ పరిశుభ్రతతో ఉంటూ రికార్డులను సక్రమంగా నిర్వహించాలని ఎటువంటి పెండెన్సీ లేకుండా చూడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ రామానుజం , ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, ఎన్ఐబి, ఐటి కోర్, కమ్యూనికేషన్, డిసిఆర్బి, రిజర్వ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం...

## - 22 సంవత్సరాల తర్వాత తిరిగి కలుసుకున్న విద్యార్థులు.




కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 30,(వుదయం ప్రతినిధి ),కూకట్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001-2002 విద్యాసంవత్సరంలో, పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక కార్యక్రమం ఆదివారం రోజున కూకట్ పల్లి లోని రాజావారి రుచులు హెరిటల్ లో ఘనంగా నిర్వహించారు. కూకట్ పల్లి హైస్కూల్లో చదువుకున్న రోజుల్లోని గత జ్ఞాపకాల్ని గుర్తు చేస్తు పాఠశాల స్థాయి విద్యనభ్యసించే ఆ రోజులే రోజులని ఆ విలువైన రోజులు మళ్ళీ రావని విద్యార్థులు తమ మన సులోని మాటలను వ్యక్తపరిచారు. వారు చేసిన అల్లర్లు ఆడిన ఆటలు పాడిన పాటలు ఉపాధ్యాయులు తమకు పాటలను వివరించిన విధానాన్ని ఎన్నటికీ మర్చిపోలేమని తెలిపారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ 22 సంవత్సరాల పూర్వ విద్యార్థులు అయిన మిమ్మల్ని ఇప్పుడు ఇలా చూస్తూ ఉంటే మాకు కూడా పాత జ్ఞాపకాలు గుర్తుకొస్తున్నాయని ఇలా మీరందరూ మా ముందు కూర్చొని ఉంటే మేము మీకు పాఠాలు బోధిస్తున్నామన్న భావన కలుగుతుందని, ప్రతి ఒక్కరూ మంచి స్థాయిలో ఉన్నందుకు మాకు చాలా గర్వంగా ఉందని అన్నారు. మేము ఈ స్థాయిలో ఉన్నామంటే మీరు మాకు బోధించిన విద్యాబాసం నేర్పిన పద్ధతులు కారణమని విద్యార్థులు అన్నారు. విద్యార్థి విద్యార్థినులు పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ చిన్న పిల్లలుగా మారి ఆటపాటలతో సంతోషంగా గడిపారు. అనంతరం ఉపాధ్యాయులకు పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరికి మొమెంటులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి, కృష్ణా రెడ్డి, విజయమ్మ, స్వర్ణ లీల, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# శిక్షల శాతం పెంచాలి

## : జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు





గద్వాల సెప్టెంబర్ 30 (వుదయం ప్రతినిధి) జిల్లాలో ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో కేసులు నమోదు అయి చార్జిషీట్ అయిన కేసులలో శిక్షల శాతం పెంచేందుకు కోర్టు డ్యూటీ పోలీస్ అధికారులు కృషి చేయాలని జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు అధికారులను ఆదేశించారు. చార్జిషీట్ అయిన కేసులలో శిక్షల శాతం పెంచేందుకు తీసుకుంటున్న చర్యలలో బాగంగా సోమవారం జిల్లా ఎస్పీ కోర్టు డ్యూటీ అధికారులతో సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం లో సమీక్షా సమావేశం నిర్వహించారు. అందులో భాగంగా పోలీస్ స్టేషన్ ల వారిగా కోర్ట్ డ్యూటీ అధికారుల పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ చార్జిషీట్ అయిన కేసులలో త్వరగా సీసీ నెంబర్ లు పొందాలని అన్నారు. గ్రేవ్ కేసులు అక్విట్ అయితే అయితే అధికారులకు తెలిపి వెంటనే పైకోర్టుకు ఆపిల్ చేయాలని సూచించారు. సెషన్స్ కోర్టు పరిధిలో ట్రయల్ నడిచే పోక్సో, రేప్, మర్డర్, తదితర కేసులను టార్గెట్గా పెట్టుకుని నేరస్తులకు శిక్షలు పడే విధంగా సాక్షులు మోటివేట్ చేయాలనీ సూచించారు. ప్రతి రోజూ క్రమం తప్పకుండా కోర్టుకు వెళ్లాలని, క్రిమినల్ జస్టిస్ సిస్టం సిసిటిఎన్ఎస్/కోర్టు మానిటరింగ్ సిస్టంలో కోర్టులో జరుగు ప్రొసెస్ సిసిడిలు సమన్స్ వారెంట్స్, ప్రతి రోజూ క్రమం తప్పకుండా ఎంట్రీ చేయాలని సూచించారు. చార్జిషీట్ అయిన కేసులలో కన్విక్షన్ రేటు పెంచాలని దీని ద్వారా ప్రజల్లో డిపార్ట్మెంట్ పై మంచి అభిప్రాయం కలుగుతుందని, క్రైమ్ రేట్ తగ్గుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి కన్విక్షన్ రేటు పెంచాలని సూచించారు. సమన్స్, వారెంట్స్ పెండింగ్ లేకుండా చూడాలని తెలిపారు. శిక్షల శాతం పెంచేందుకు కోర్టు డ్యూటీ అధికారులు ప్రణాళిక ప్రకారం పని చేస్తూ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమం లో డిసిఆర్బి ఎస్సై రజిత, కోర్టు లైసన్ ఏఎస్సై ప్రసాద్, హెడ్ కానిస్టేబుల్స్ పరమేష్, సాయి బాబా, లక్ష్మణ్ కోర్టు డ్యూటీ అదికారులు పాల్గొన్నారు.

## మార్కెటింగ్ డైరెక్టర్ ని కలిసిన అలంపూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దొడ్డన్న



అలంపూర్ సెప్టెంబర్ 30 (వుదయం ప్రతినిధి)హైదరాబాదులో మార్కెటింగ్ స్టేట్ ఆఫీస్ లో డైరెక్టర్ లక్ష్మీబాయి ని సోమవారం అలంపూర్ మార్కెట్ యార్డు చైర్మన్ బింగిదొడ్డి దొడ్డప్ప, వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు. వారు అలంపూర్ వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి కోరకు సహకారం అందించాలని కోరడం జరిగినది. డైరెక్టర్ లక్ష్మీబాయి ఎల్లప్పుడు అల్లంపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధి కొరకు సహకరిస్తానని సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా చైర్మన్ దొడ్డన్న, వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవేంద్ర, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## దళితబంధు పేరు చెప్పి డబ్బులు దండుకున్న బిఆర్ఎస్ దళారులపై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసిన జిల్లా ఎస్సీ సెల్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్. మద్దిలేటి

అలంపూర్ సెప్టెంబర్ 30 (వుదయం ప్రతినిధి)గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో దళిత బంధు పేరు చెప్పి బిఆర్ఎస్ నాయకులు, దళారులు అలంపూర్ నియోజకవర్గంలో అనేక గ్రామాలలో దళితుల నుండి లక్షల రూపాయలు వసూలు చేసి దళితుల జీవితాలను అప్పుల పాలు చేసి వారి జీవితాలతో ఆడుకున్నారని ఎస్సీ సెల్ కాంగ్రెస్ అధ్యక్షుడు మద్దిలేటి అన్నారు.
సోమవారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ కి జిల్లా నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులతో కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది. ఇట్టి విషయంపై ఎస్పీ స్పందిస్తూ దళితుల పట్ల జరిగిన అన్యాయాన్ని విచారించి దళిత బంధు బాధితులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాధ్యతలు స్వీకరించిన అదనపు కలెక్టర్ వి. లక్ష్మీనారాయణ





గద్వాల సెప్టెంబర్ 30 (వు దయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా వి. లక్ష్మీనారాయణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని తన చాంబర్ కు చేరుకుని బాధ్యతలు చేపట్టారు. అంతకుముందు ఆయన కలెక్టర్ బి.యం. సంతోష్ ను క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఇంతకుముందు జిహెచ్ఎంసి, హైదరాబాదులో ల్యాండ్ అక్విజేషన్ విభాగంలో పనిచేసి జిల్లాకు అదనపు కలెక్టర్ గా బదిలీపై వచ్చారు. ప్రస్తుతం అదనపు కలెక్టర్ గా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహించిన శ్రీనివాసరావు యధావిధిగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ల్యాండ్ అక్విజేషన్ గా బాధ్యతలు నిర్వహిస్తారు. కలెక్టరేట్ ఏ.ఓ. వీరభద్రప్ప కార్యాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు అదనపు కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసి స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలియజేశారు.

# మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ఒక్క రోజు దీక్షలోగొంగళ్ళ రంజిత్ కుమార్

## సంఘీభావం తెలిపిన జిల్లా బిజెపి అధ్యక్షుడు రామచంద్రారెడ్డి



గద్వాల సెప్టెంబర్ 30 (వుదయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో నిషేధిత గంజాయి, మత్తు పదార్థాలు, డ్రగ్స్ కు వ్యతిరేకంగా పాత బస్టాండ్ దగ్గర ఒక రోజు దీక్ష చేస్తున్న నడి గడ్డ హక్కుల పోరాట సమితి గొంగళ్ళ రంజిత్ కుమార్ కు బీజేపీ జోగులాంబ గద్వాల అధ్యక్షులు ఎస్. రామచంద్రారెడ్డి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ మత్తు పదార్థాలకు బానిసై మంచి భవిష్యత్తును,జీవితాలను ఆగం చేసుకుంటున్నరని విద్యార్థుల తల్లిదండ్రులకు ఎంతో ఆవేదనకు గురవుతున్నరని అన్నారు. గంజాయి మత్తు పదార్థాలు తీసుకోవడం వలన చిన్న వయసు లొనే 30సంవత్సరాల లోపే చనిపోతున్నారని అన్నారు. ఈ రోజు నిషేధిత పదార్థాలపై అవగాహన కార్యక్రమానికి ఒక్క రోజు దీక్ష చేపట్టిన గోంగళ్ల రంజిత్ కుమార్ కి ధన్యవాదాలు తెలుపుతూ జిల్లా లోని ప్రతి పాఠశాలను సందర్శించి విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండే విధంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండల వెంకట రాములు, బిజెపి ఐటీ సెల్ కన్వీనర్ చిత్తారి కిరణ్, నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, బిజెవైఎం నాయకులు గాంజా సాయి, మోహన్ రెడ్డి, నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు పెద్ద ఎత్తున దీక్షలో పాల్గొన్నారు.

# అమ్మవారి సేవలో పాత్రులమౌవుతాం...!!

### ఎంపీ రాజ్యసభ సభ్యులు రవిచంద్ర



ఖమ్మం సెప్టెంబర్ 30 (ఉదయం ప్రతినిధి)::అక్టోబర్ 3తేదీ నుండి 12వ తేది వరకు జరిగే శ్రీ ఓరుగల్లు భద్రకాళీ మాత శరన్నవరాత్రి మహోత్సవముల సందర్భంగా వేలాదిమంది భక్తులు వీక్షించే అమ్మవారి హంసవాహన సేవ తెప్పోత్సవ కార్యక్రమ శాశ్వత దాత అయినా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ని వారి నివాసంలో కలిసి ఆహ్వాన పత్రిక అందించి అమ్మవారి సేవలో పాల్గొనాలని కోరిన శ్రీ భద్రకాళి దేవస్థానం వేద పండితులు అరవింద్ శర్మ. దత్తు శర్మ.అనంతరం అమ్మవారి వేద ఆశీర్వచనంతో ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా రవిచంద్ర మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈసారి కూడా అమ్మవారి హంస వాహనాన్ని రకరకాల విద్యుత్ కాంతులతో వివిధ రకాల పుష్పములచే సర్వాంగ సుందరంగా అలంకరించి తెప్పోత్సవ సేవా కార్యక్రమంలో మా కుటుంబ సభ్యులమందరం పాల్గొని అమ్మవారి సేవలో పాత్రులవమౌవుతామని వేద పండితులకు చెప్పడం జరిగింది.

శ్రీ శృంగేరి శంకర మఠం వారి ఆహ్వానం

ఆటోనగర్ రోడ్ శ్రీనివాస కాలనీ, శ్రీ శృంగేరి శంకర మఠం శ్రీ శారద దేవి శరన్నవరాత్రి ఉత్సవముల సందర్భంగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ని వారి నివాసంలో కలిసి ఆహ్వాన పత్రిక అందించిన ప్రధానార్చకులు సంగమేశ్వర జోషి, అనంతరం అమ్మవారి శేష వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు...

# అక్టోబర్ 3 ఖమ్మంలో జరుగు బహుజన బతుకమ్మను జయప్రదం చేయండి.

### బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాసరావు..

ఖమ్మం సెప్టెంబర్ 30 (ఉదయం ప్రతినిధి)::ఖమ్మం జిల్లా బార్ అసోసియేషన్ అడ్వకేట్ తిరుమలలో అధ్యక్షతన విమలక్క ఆధ్వర్యంలో ఖమ్మంలోని ఖానాపురం ప్రాంతంలో జరగబోవు బహుజన బతుకమ్మను జయ ప్రధాని కోరుతూ కరపత్ర ఆవిష్కరణ నిర్వహించడం జరిగినది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న అత్యాచారాలకు వ్యతిరేకంగా పర్యావరణ పరిరక్షణ కొరకు రాష్ట్రవ్యాప్తంగా విమలక్క ఆధ్వర్యంలో జరుగు ఈ బహుజన బతకమ్మను ప్రతి ఆడబిడ్డ హాజరై జయప్రదం చేయవలసిన బాధ్యత ఉంది అన్నారు . అడ్వకేట్ ఉబ్బలపల్లి నిరోషా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం నుంచి ఒకపక్క దొరసాని బతుకమ్మ నిర్వహిస్తుంటే తెలంగాణ బహుజన ఆడబిడ్డ బహుజన మహిళల స్థితిగతులు వివరిస్తూ గత 15 సంవత్సరాలుగా విమలక్క బహుజన బతకమ్మ నిర్వహించడం ఈ రాష్ట్రంలో ఒక విప్లవ ఆత్మక మార్పు కొనసాగుతుంది . బహుజన సంస్కృతిలో ప్రత్యామ్నాయంగా జరిగే ఈ బహుజన బతుకమ్మ ను జయప్రదం చేయాలని అన్నారు . అడ్వకేట్ తిరుమల్ రావు మాట్లాడుతు మహిళల పట్ల జరుగు అత్యాచారాల కారణాల వెనక సంవత్సరాల నుండి కొనసాగుతున్న బ్రాహ్మణీయ మనువాద ఆలోచనలేనని . పైవర్ణాల స్త్రీల కు ఒక న్యాయం కింది దళిత బహుజన స్త్రీలకు మరొక న్యాయం జరుగుతుందని అందుకే బహుజన స్త్రీలు ఐక్యం కావలసిన అవసరం ఉందని. రాజకీయ వాటాకై బహుజన స్త్రీలు ఉద్యమించాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్యక్రమంలో బహుజన పొలిటికల్ సెంటర్ రాష్ట్ర నాయకులు పోడకండి రాంబాబు , ముదిరాజ్ హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు లింగన్న బోయిన లక్ష్మణ్, ప్రముఖ న్యాయవాది అద్దంకి నాగేశ్వరరావు, ప్రముఖ అడ్వకేట్లు తదితరులు పాల్గొన్నారు .

# అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు వచ్చేలా కృషి చేస్తాం...

### : రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్



కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 30,(ఉదయం ప్రతినిధి ),కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు వచ్చేలా కృషి చేస్తామని తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గ టీయూడబ్ల్యూజే అధ్యక్షుడు మంకాల సుధీర్ అధ్యక్షతన జరిగిన జర్నలిస్టుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ నగరంతో పాటు ఇతర జిల్లాల విలేకరుల ఇళ్ల స్థలాలు కేటాయించే విషయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన వైఖరి ప్రకటించాలని, ఈ విషయంలో సంబంధిత శాఖ మంత్రి రాష్ట్రంలోని యూనియన్ నేతలతో సంప్రదింపులు జరిపి ఒక ప్రణాళికను రూపొందించి అధికారిక ప్రకటన చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి సానుకూలంగా స్పందించి జర్నలిస్టకు ఇండ్ల స్థలాలు కేటాయిస్తే వారికి, సహకరించిన ఇతర యూనియన్ నాయకులకు పాలాభిషేకం చేస్తామని అన్నారు. ఇండ్ల స్థలాల విషయంలో సొంత ప్రయోజనాల కోసం ఇతర యూనియన్ నాయకులు కొందరు గందరగోళాన్ని సృష్టించి జర్నలిస్టులను అయోమయానికి గురి చేస్తున్నారని, ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వమే స్పష్టతను తెలియజేయాలనీ సూచించారు. ఈ మధ్యకాలంలో తరుచు జర్నలిస్టులపై పలుచోట్ల దాడులు జరుగుతున్నాయని వాటిని తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం తీవ్రంగా ఖండిస్తుందని, ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని అటాక్స్ కమిటీలను పునరుద్ధరించాలని కోరారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ జర్నలిస్టులకు దుండిగల్ లోనే ఇళ్ల స్థలాలను కేటాయించే దిశగా రాష్ట్ర ప్రభుత్వంపై తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం ఒత్తిడి తీసుకొస్తుందని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, నిధులతో సూరారంలోని ప్రెస్ క్లబ్ భవన నిర్మాణాన్ని త్వరలోనే పూర్తి చేసి జర్నలిస్టులకు అందుబాటులో తీసుకువస్తామని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివాజీ, మేడ్చల్ జిల్లా నాయకులు కొలిపాక వెంకట్, సుగ్రీవుడు, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, జర్నలిస్టులు శ్రీనివాస్, బాన్సాడ వెంకటేష్, కృష్ణ పంతులు,తాళ్ళ అనంతరావు, నర్సింలు, పత్తి మాధవ్, శ్రీగిరి శ్రీనివాస్, ఎర్రోళ్ల బాబు, సురేష్ గౌడ్, శోభన్, కళ్యాణ్, జుట్టు సాయి, రవీందర్ రెడ్డి, రాజిరెడ్డి, గణేష్ రెడ్డి, ఉదయ్, రాజేశ్వర్, ప్రసాద్ గుప్త, రవీందర్ గుప్త, శివ కుమార్, మల్లేష్ యాదవ్, తదితర పాల్గొన్నారు.

# మోటె చిరంజీవి కి గౌరవ డాక్టరేట్



పరకాల సెప్టెంబర్ 30 (ఉదయం ప్రతినిధి) కవిగా, రచయితగా, వ్యాఖ్యాతగా, గాయకుడి గా మరియు కాలమిస్ట్ గా రాణిస్తూ,ప్రార్థించే పెదవులకన్నా, సేవ చేసే చేతులు మిన్న అనేటువంటి దృక్కోణంతో గత 20 సంవత్సరాల నుండి అనేక స్వచ్ఛంద సంస్థల్లో పనిచేస్తూ 2017 లో మదర్ ఫౌండేషన్ స్థాపించిన, మదర్ ఫౌండేషన్ చైర్మన్ మోటె చిరంజీవి ఆధ్వర్యంలో అలాగే మదర్ ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ ,ప్రభుత్వేతర అధ్యాపకులకు, ఉద్యోగులకు, విద్యార్థులకు, సామాజికవేత్తలకు, స్వచ్ఛంద సంస్థ సేవాప్రతినిధులకు, వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచినటువంటి వారికి ,పలు అవార్డులు ఇస్తూ ,సన్మానం చేస్తూ, తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకుంటున్నారు మోటె చిరంజీవి. విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నారు.సుమారుగా పది వరకు డాక్యుమెంటరీలను పొందుపరిచాడు .అన్నదాతకు ఆసరా, ఒత్తిడి లేని విద్యా, ఆత్మహత్యల నివారణకు యువతా మేలుకో వంటి డాక్యుమెంటరీలు ఎంతో గుర్తింపును ఇచ్చాయి.ఇవే కాకుండా ప్రతి సంవత్సరం గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి వివిధ రంగాలకు చెందినటువంటి కళాకారులకు ,ప్రతిభ కనబరచిఅటువంటి వారికి ,పలు రకాల అవార్డులు ఇస్తూ ,షీల్డు ,శాలువా ప్రశంసాపత్రాలతో మంత్రులతో ప్రభుత్వ అధికారులు గా ఉన్నత హోదాలో ఉన్నటువంటి వారితో సన్మానిస్తున్నారు.మదర్ ఫౌండేషన్ ద్వారా కొన్ని వందల సంఖ్యలో ఉచిత మెగా వైద్య శిభిరాలు,రైతులు,శాస్త్రవేత్తలు ,వ్యవసాయ అధికారులచే అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడమే కాకుండా వారికి వివిధ రకాల అవార్డులతో సత్కరించారు.కరోనా కష్టకాలంలో కూడా నూటాయాభై మంది వలస కూలీలకు నలభై అయిదు రోజుల పాటు భోజన వసతి మరియు వారు ఉండేందుకు వసతిని కూడా ఏర్పాటు చేశాడు.ఎనభై వేల మాస్కులను గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి ప్రజలకు ,పరీక్షలు రాసే విద్యార్థులకు,విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్నటువంటి అధ్యాపకులకు అందజేయడం జరిగింది.ఈ విధంగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నటువంటి మోటె చిరంజీవి సాధారణ ప్రయివేటు అధ్యాపకుడు తనకు వచ్చిన జీతంలో కొంత భాగాన్ని ఖర్చుచేస్తూ ఈ విధంగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారు .కరోనా కష్టకాలంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు, నర్సులకు ,డాక్టర్లకు, ఆశా వర్కర్లకు,పోలీసు సిబ్బందికి సైతం,జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నూటయాభైమందికి ఫ్రంట్లైన్ వారియర్స్ ను గుర్తించి వారికి ఉత్తమ సేవా పురస్కార అవార్డు తో సన్మానించారు.రెడ్డి ,మాజీ స్పీకర్ మధుసూదనాచారి వంటి వారితో ఘనంగా సన్మానించడం జరిగింది.ఒక మనిషిలో ఒక ఉద్యమకారుని చూడొచ్చు, ఒక కళాకారుని చూడొచ్చు, ఒక వ్యాఖ్యాతను చూడొచ్చు, ఒక అధ్యాపకుడిని చూడొచ్చు, ఒక గాయకున్ని చూడొచ్చు , ఒక విశ్లేషకుల్ని చూడొచ్చు కానీ మోటె చిరంజీవి అన్నీ కలగలిపిన ఒక మహోన్నత వ్యక్తిగా, బహుముఖ ప్రజ్ఞాశాలి గా,అనేకమందికి సేవ చేస్తూ సేవాతత్పరుడిగా తనకంటూ ప్రత్యేకతను చాటుకుంటున్నారు.అంతేకాకుండా సమాజహిత రచనలు చేయాలనే దృక్పథంతో అనేక సంపాదకీయ రచనలు చేశారు .తెలంగాణ సంస్కృతి,సాంప్రదాయలకు ప్రతిబింబించే బతుకమ్మ పండుగ ఆవశ్యకతను బతుకమ్మ పండుగ సందర్భంగా విడియో పాటలను రూపొందించారు.అంతేకాక చిరంజీవి సేవను గుర్తించిన పలు స్వచ్ఛంద సంస్థలు పలు అవార్డులను ఇవ్వడం జరిగింది. పద్ధెనిమిది వరకు ఇంటర్నేషనల్ అవార్డులు ,డెబ్బై వరకు జాతీయ అవార్డులు ,వందకు పైగా రాష్ట్ర స్థాయి అవార్డులు పొందారు .డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ,బాబూ జగ్జీవన్ రామ్, మహాత్మా జ్యోతిబా పూలే ,మదర్ సేవారత్న ,ఉత్తమ సేవా పురస్కార్,కళారత్న, కాళోజీ అవార్డు, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఇంటర్నేషనల్ అవార్డ్ మరియు వరల్డ్ బుక్ అఫ్ రికార్డ్,వండర్ బుక్ అఫ్ రికార్డ్ ,తెలుగు బుక్ అఫ్ రికార్డు వంటివి అనేకం పొందడం జరిగింది .గిన్నిస్ బుక్ అఫ్ రికార్డు కోసం 1000 మందితో ఇంటర్నేషనల్ లంబాడీ డాన్స్ ఫెస్టివల్ ను మొట్ట మొదటి గారిగా ఏర్పాటు చేయడం జరిగింది.ఇవేకాకుండ సుద్దాల అశోక్ తేజ,అర్ వి పట్నాయక్ ,జేడి లక్ష్మినారాయణ,మాజీ గవర్నర్ రోషయ్య వంటి ప్రముఖుల చేతుల మీదుగా ఎన్నో అవార్డులు అందుకున్నారు.ఇంతటి అకుంటిత దీక్షతో పనిచేస్తు తనకు రేడియో స్టేషన్ లో వచ్చిన జీతంతో అనేక సామాజిక స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేస్తున్నాడు.సమాజ హితం కోసం పని చేస్తున్నటువంటి సామాజికవేత్తకు హైదరాబాదులోని తెలంగాణ సారస్వత పరిషత్ లో నిర్వహించిన కార్యక్రమంలో స్ఫూర్తి సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏషియా ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ (యూ ఎస్ ఎ ) వారు మదర్ ఫౌండేషన్ చైర్మన్ మోటె చిరంజీవిని గౌరవ డాక్టరేట్ తో ఘనంగా సన్మానించారు. ఈ అవార్డును స్ఫూర్తి సోషల్ సర్వీస్ సొసైటీ ముఖ్య సలహాదారులు గూడూరు చెన్నారెడ్డి, స్ఫూర్తి సోషల్ సర్వీస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ రమేష్ చేతులమీదుగా తీసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టరేట్ అందుకున్న అవార్డు గ్రహీత మోటార్ చిరంజీవి మాట్లాడుతూ ఈ డాక్టరేట్ అవార్డు నాలో బాధ్యతను పెంచిందని, మునుముందు మరిన్ని ఉన్నత సేవా కార్యక్రమాలు చేసేందుకు స్ఫూర్తి నింపిందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో రుద్రమదేవి, కన్నడ నటుడు అశోక్,షేక్ హుస్సేన్,పర్వీన్,నాగ స్వామి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# నిషేధం మాటున నింపుతున్నారు...

- కట్టడి చేయలేక కాదు... కాసుల కోసం
- బంద్ ఉన్న రోజు ముందే చేర్చుతున్న సరుకు
- ఆటోలో డోర్ డెలివరీ చేస్తూ మద్యం సరఫరా
- విచ్చలవిడిగా బెల్ట్ షాపులు... పట్టింపు లేని ఎక్సైజ్ శాఖ

వరంగల్, సెప్టెంబర్ 30,ఉదయం ప్రతినిధి:బెల్ట్ షాపులు నివారిస్తామని పాలకుల మాట తప్ప పట్టించుకున్న నాథుడే లేడు. నివారణ మాట దేవుడెరుగు పండుగలు, జయంతి పేరిట వచ్చు పలు బందులను ఆసరాగా చేసుకుని ఆటోలో విచ్చలవిడిగా మద్యం బెల్ట్ షాపులకు డోర్ డెలివరీ చేస్తున్నారు వైన్ షాప్ నిర్వాహకులు.ఈ తతంగం అంతా బహిరంగంగానే జరుగుతున్న సంబంధిత శాఖ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. ఇంకా అధికంగా అమ్మాలని సైతం ఒత్తిడి చేస్తున్నట్లు సమాచారం. ఇది ఆసరాగా చేసుకున్న వైన్ షాప్ నిర్వాహకులు ఇష్టారీతినా ఆటోలో మద్యం సరఫరా చేస్తున్నారు.

**- కట్టడి చేయలేక కాదు... కాసుల కోసం**

బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తూ ఆటోలో మద్యం సరఫరా విధానాన్ని అధికారులు కట్టడి చేయలేక కాదు ఎక్కడ వారికి రావాల్సిన కాసులు పోతాయో అని చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నట్లు సమాచారం. వైన్ షాప్ లో రిటైల్ హోల్సేల్ అంటూ కౌంటర్లు ఏర్పాటు చేసి హోల్సేల్ ద్వారా బెల్ట్ షాపులకు అధిక ధరలకు విక్రయిస్తూ కాసుల సొమ్ము చేసుకుంటున్నారు. ఈ కాసులనే కొన్ని శాఖల అధికారులకు ఆర్థిక అవసరాల నిమిత్తం అందిస్తున్నట్లు ఆరోపణ వినిపిస్తున్నాయి. ఒకవేళ మద్యం సరఫరాను కనుక అడ్డుకుంటే ఆర్థిక అవసరాలు దెబ్బతినే అవకాశం ఉందని ఆటోలో తరలిస్తున్న మద్యాన్ని కట్టడి చేయలేకపోతున్నారు.

**- టాస్క్ ఫోర్స్ దాడులు తగ్గాయి...**

అక్రమంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వారిపై టాస్క్ ఫోర్స్ అధికారులు దాడి చేసి వారు అమ్ముతున్న మద్యాన్ని స్థానికంగా ఉన్న స్టేషన్ లో అప్పగించి బెల్ షాప్ నిర్వాహకునిపై కేసులు నమోదు చేసేవారు. అయితే ఈ మధ్య కాలంలో టాస్క్ ఫోర్స్ అధికారులు బెల్ట్ షాపులపై దాడులు చేయడం తగ్గించడం తో బెల్ట్ షాపులు మరియు వైన్ షాపు నిర్వాహకులు అడ్డు అదుపు లేకుండా ఇష్టరీతినా మద్యాన్ని సరఫరా చేస్తూ మద్యం బానిసల జేబులు ఖాళీ చేస్తున్నారు. టాస్క్ ఫోర్స్ అధికారులు దాడులు చేస్తే కొంత మేర బెల్ట్ షాపులను కట్టడి చేయవచ్చు.

**- బంద్ కు ముందే నింపుతున్నారు**

ఏదైనా పండుగలు, మహనీయుల జయంతి వర్ధంతుల సందర్భంగా మద్యం షాపులకు బంద్ ను ప్రకటిస్తారు. ఎందుకంటే మహనీయులకు ఇచ్చే గౌరవం మరియు పండుగలు అయితే ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఉండడానికి ముందు జాగ్రత్త చర్యగా బంద్ ప్రకటిస్తారు. అయితే బందులను ఆసరా చేసుకున్న వైన్ షాప్ నిర్వాహకులు బందుకు ముందు రోజు నుంచే మద్యాన్ని ఆటోలో బెల్ట్ షాపులకు డోర్ డెలివరీ చేస్తూ పండుగలకు మరియు మహనీయులకు ఇచ్చిన ప్రాముఖ్యతను దెబ్బతీస్తున్నారు. సంబంధిత శాఖ అధికారులు పట్టించుకుంటే ఈ చర్యలను అడ్డుకోవచ్చు కానీ సంబంధిత శాఖ అధికారులు ఏ విధంగా స్పందిస్తారో అనేది వేచి చూడాల్సిందే.

# రాష్ట్ర వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ సర్వీస్ అసోసియేషన్నూతన కార్యవర్గం ఎన్నిక

### అధ్యక్ష ప్రధాన కార్య దర్శులుగా మన్యం రమేష్ బాబు, డాక్టర్ గంధం నాగయ్య



హైదరాబాద్ సెప్టెంబర్ 30 : తెలంగాణ రాష్ట్ర వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ సర్వీస్ అసోసియేషన్ ఎన్నికల్లో ప్రెసిడెంట్ గా డాక్టర్ మన్యం రమేష్ బాబు, జనరల్ సెక్రెటరీ గా డాక్టర్ గంధం నాగయ్య గెలుపొందారు.తెలంగాణ రాష్ట్ర వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ సర్వీస్ అసోసియేషన్ ఎన్నికలు ఆదివారం శాంతినగర్, హైదరాబాద్ లో జరగగా మన ప్యానెల్ నుండి పోటీ చేసిన 12 మంది అభ్యర్థులకు 12 మంది క్లీన్ స్వీప్ తో గెలుపొందారు..మొత్తం 678 డాక్టర్ లు ఉండగా ,మొత్తం 606 ఓట్లు పోలయ్యాయి. ప్రెసిడెంట్ అభ్యర్థి గా గెలుపొందిన డాక్టర్ మన్యం రమేష్ బాబు కి 399 ఓట్లు పడగా,ప్రత్యర్థి అభ్యర్థి డాక్టర్ ఎం.నాగరాజు యాదవ్ కి 204 ఓట్లు పోలయ్యాయి.195 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందారు..అలాగే అసోసియేట్ ప్రెసిడెంట్ గా డాక్టర్ మారం శ్రీధర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ గా డాక్టర్ గంధం నాగయ్య, కోశాధికారి గా డాక్టర్ శ్రీధర్ వర్మ , వైస్ ప్రెసిడెంట్లుగా1.డాక్టర్ బద్దం రాజేంధర్ రెడ్డి,2.డాక్టర్ కౌలురి విజయలక్ష్మి3.డాక్టర్ జనార్ధన్ లకావత్4.డాక్టర్ వడ్డేపల్లి రమేష్ లు గెలుపొందగా.. జాయింట్ సెక్రటరీలు గా1. డాక్టర్ కేతావత్ భాను నాయక్2. డాక్టర్ నెల్లికొండ శ్రావణి గౌడ్,3. డాక్టర్ కండెల సంతోష్ రెడ్డి4. డాక్టర్ పూదూరి రాజ్ కుమార్ లు గెలుపొందారు..గెలుపొందిన ప్రెసిడెంట్ డాక్టర్ మన్యం రమేష్ బాబు గారు మాట్లాడుతూ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ల హక్కుల పోరాటానికై, సంక్షేమానికి మరియు గౌరవం పెంపొందించే విధంగా కృషి చేస్తుందని.. అన్నిటికంటే ముఖ్యంగా ఎన్నో ఏళ్లుగా పెండింగ్ ఉన్న డిపార్ట్మెంట్ పునర్వ్యవస్థీకరణ ఫైల్ ని మరియు ఇతర ప్రధాన సమస్యలను ప్రభుత్వ సహకారంతో సాధించుకుంటామని వారు పేర్కొన్నారు.

# కెప్టెన్ ఇంటికి జువ్వాడి...



కోరుట్ల సెప్టెంబర్ 30 (ఉదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి పురుషోత్తం రెడ్డి మృతి చెందగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు సోమవారం మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇంటికి వెళ్లి పురుషోత్తం రెడ్డికి నివాళులర్పించారు ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు విలేకరులతో మాట్లాడుతూ పురుషోత్తం రెడ్డి మరణం చాలా బాధాకరమని అన్నారు ఈకార్యక్రమంలో జగిత్యాల జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏలాల జలపతి రెడ్డి పాల్గొన్నారు

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి

**ప్రత్యేక అధికారులు విద్యా, వైద్యం,శానిటేషన్,లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి,**
**క్రమం తప్పకుండా వసతి గృహాల సందర్శన, తనిఖీలు చేయాలి**
**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్,**






మహబూబాబాద్ సెప్టెంబర్ 30(వుదయం ప్రతినిధి ):సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలోఅదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో తో కలిసి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వివిధ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉన్న వాటిని గుర్తించి నిజమైన పేద లబ్ధిదారులకు సహాయం చేయాలని అధికారులకు సూచించారు, ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టరేట్ 14, డిఆర్డిఓ 14, ఎస్టీ వెల్ఫేర్ 9, తహసిల్దార్ మరిపెడ 8, కేసముద్రం 6, డిపిఆర్ఓ 6, ఎస్సీ కార్పొరేషన్ 5, ఆర్డీవో మహబూబాబాద్, 5, పోలీస్ 4, వైద్య ఆరోగ్యశాఖ 4, ఇలా తదితర విభాగాలకు చెందిన మొత్తం దరఖాస్తులు (131) అందాయని, సంబంధిత విభాగాలకు పంపడం జరిగిందని తెలిపారు,అనంతరం ప్రధాన సమావేశ మందిరంలో ప్రజావాణి దరఖాస్తుల పరిశీలన పరిష్కారం, మండలాల ప్రత్యేక అధికారులతో విద్యా, వైద్యం, సానిటేషన్, వసతి గృహాలు తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు,మండలాల ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన గ్రామాలలో షెడ్యూల్ ప్రకారం సానిటేషన్, వైద్యం, విద్య వసతి గృహాల తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు,క్షేత్రస్థాయిలో వసతి గృహాలు, అంగన్వాడి కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలు తనిఖీ నిర్వహించాలన్నారు,విద్యాసంస్థలలో విద్యార్థిని, విద్యార్థులకు ఉత్తమమైన బోధనలతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు,ప్రతి విభాగం ప్రజలకు పారదర్శకంగా వేగంగా సేవలు అందించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో నర్మద, డిఆర్డిఓ మదన్మోహన్ రాజు, డిపిఓ హరిప్రసాద్, డి డబ్ల్యు ఓ వరలక్ష్మి, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, డిడి గ్రౌండ్ వాటర్ సురేష్, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అన్ని వార్డులకు సమాన నిధులు కేటాయించాలి...

**జనరల్ ఫండ్ నిధులు కేవలం కాంగ్రెస్ వార్డులకే కేటాయించడం ఏంటి...**
**టిఆర్ఎస్ బిజెపి ఎంఐఎం కౌన్సిలర్లకు సంబంధించిన వార్డులపై వివక్ష...**
**జనరల్ ఫండ్ నిధులు పట్టణ ప్రజలు కడుతున్న టాక్సీల ద్వారా వసూలు చేసిన డబ్బులు...**
**ప్రజలు కడుతున్న టాక్సీలు పట్టణాభివృద్ధికి ఉపయోగించాలి...**
**ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**



కోరుట్ల సెప్టెంబర్ 30 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మున్సిపల్ సాధారణ సమావేశం సోమవారం మున్సిపల్ సమావేశ మందిరంలో నిర్వహించారు ఇట్టి సమావేశ ఎజెండాలోని మున్సిపల్ జనరల్ ఫండ్ నిధులను కేవలం కాంగ్రెస్ వార్డులకు మాత్రమే కేటాయించడానన్ని కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తప్పుపట్టారు జనరల్ ఫండ్ నిధులు కోరుట్ల ప్రజల హక్కు అని దాన్ని అన్ని వార్డులకు సమానంగా కేటాయించకుండా భారత రాష్ట్ర సమితి పార్టీ భారతీయ జనతా పార్టీ ఎంఐఎం పార్టీ లకు చెందిన కౌన్సిలర్ ల వార్డులపై వివక్ష చూపుతూ వారి వార్డులలో నిధులు కేటాయించకపోవడంపై విచారని వ్యక్తం చేశారు అలాగే అభివృద్ధి పనుల కొరకు అన్ని వార్డులలో నిధులు పెట్టడానికి మాత్రం మున్సిపల్ జనరల్ ఫండ్ లో నిధులు లేవు కానీ రాజకీయ నాయకుడి విగ్రహం ఏర్పాటు చేయడానికి 21 లక్షల నిధులు ఎలా కేటాయిస్తారు అనడానికి ప్రజలకు చెప్పాలన్నారు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నుండి పట్టణ అభివృద్ధి కొరకై మున్సిపల్ కు నిధులు కేటాయించడం లేదని ఈ వర్షాకాలం వల్ల రోడ్లు పాడై తీవ్ర ఇబ్బందులు ఉన్నాయని మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు కూడా సరిగా ఇవ్వడం లేదని ఇలాంటి సమయంలో జనరల్ ఫండ్ ను వృధా చేయవద్దని కోరారు అదేవిధంగా అవసరమైతే రాజకీయాలకతీతంగా మాజీ మంత్రివర్యులు క్రీస్తు శేషులు జువ్వాడి రత్నాకర్ రావు విగ్రహానికి తన సొంత నిధులు కూడా విరాళంగా అందిస్తారని ఈ జనరల్ ఫండ్ నిధులు కోరుట్ల ప్రజల టాక్స్ ల ద్వారా వసూలు చేసిన డబ్బు కాబట్టి ప్రజలకే ఉపయోగపడేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుట్ల పట్టణ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని వెంటనే అజెండాలోని 2 14 అంశాలను రద్దు చేయాలని కోరారు%శీ

# నిరుద్యోగ విద్యార్థుల ఉద్యోగాలకై పోరాడే వారికే పట్టం కడదాం...

**సమస్యల పట్ల అవగాహన ఉన్న వారిని ఎమ్మెల్సీగా ఎన్నుకుందాం...**




కోరుట్ల సెప్టెంబర్ 30 (వుదయం ప్రతినిధి) నిరుద్యోగ విద్యార్థుల సమస్యలపై పోరాటం చేసి వారి సమస్యల పరిష్కరిస్తూ సమస్యల పట్ల అవగాహన ఉన్నవారిని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిస్వార్ధంగా పనిచేసే వారికి పట్టభద్రుల ఎన్నికల్లో ఎమ్మెల్సీగా గెలిపించుకుందామని సోమవారం కోరుట్ల పట్టణంలో గల రామకృష్ణ డిగ్రీ కళాశాలలో పట్టభద్రులు ఓటర్ నమోదు కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కేశిపెద్ది శ్రీధర్ రాజు అన్నారు ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి పట్టభద్రులు విధిగా కర్తవ్యం గా ఓటు నమోదు చేసుకోవాలని కోరారు అది మన బాధ్యత అన్నారు ఉమ్మడి కరీంనగర్ అదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పరిధిలోని పట్టభద్రులందరూ నమోదు చేసుకునే విధంగా చైతన్య కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు నిరుద్యోగ విద్యార్థి సమస్యలపై గల గల మెత్తి వారి సమస్యల పరిష్కారం కోసం పోరాడే వారిని పొట్ట బదులు ఎమ్మెల్సీగా ఎన్నుకుందామని కోరారు కేవలం ఎన్నికల కొరకు నిరుద్యోగ విద్యార్థులపై ప్రేమను చూపించే నాయకులను నమ్మవద్దని ఈ సందర్భంగా కోరారు శాసనమండలిలో సమస్యలను ప్రశ్నించే సత్తా ఉండే నాయకులని పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఎన్నుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి శికారి గోపికృష్ణ కరీంనగర్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం కన్వీనర్ మియాపురం రవీంద్రాచారి బీసీ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తుమ్మనపల్లి రాజేంద్రప్రసాద్ రామకృష్ణ డిగ్రీ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ గ్రాడ్యుయేట్స్ బెజ్జారపు ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# రైతులు స్వచ్ఛందంగా తరలిరావాలి...



కోరుట్ల సెప్టెంబర్ 30 (వుదయం ప్రతినిధి) అక్టోబర్ 4వ తేదీన తలపెట్టిన చలో కలెక్టరేట్ ముట్టడి రైతు ధర్నా కార్యక్రమానికి కథలాపూర్ మండల రైతులు వేలాదిగా స్వచ్ఛందంగా తరలివచ్చి రైతు వారిని ప్రభుత్వానికి వినిపించేలా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం కథ్లాపూర్ మండలం బొమ్మెన గ్రామంలో నిర్వహించిన రైతు సమావేశంలో రైతు ఐక్యవేదిక నాయకులు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా జిల్లా రైతు ఐక్యవేదిక అధ్యక్షులు నల్లా రమేష్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలకతీతంగా ఇచ్చిన పిలుపుకు జిల్లా వ్యాప్తంగా రైతులు స్వచ్ఛందంగా మద్దతు తెలుపుతున్నారని ధర్నాకి ప్రతి గ్రామం నుండి రైతులు తరలిరావాలని పిలుపునిచ్చారు అనంతరం రైతు ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు పొన్నాల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలనే పూర్తిస్థాయిలో అమలు చేయాలని అన్నదాతలు కోరుతున్నారని అన్నదాతలకు అదనంగా ఏమీ అడగడం లేదని ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విస్తలమైన నేపథ్యంలో ప్రభుత్వంకు రైతుల గోడు వినిపించడానికి చేపట్టిన చలో కలెక్టరేట్ రైతు ధర్నాకి పార్టీలకతీతంగా పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా రైతు వేదిక నాయకులు పిడుగు సంద్యన్న మంగళ వెంకటరెడ్డి రాజారెడ్డి వంశీ ఉమేష్ ఉమ్మడి మేడిపల్లి మండలానికి చెందిన పలువురు రైతు ఐక్యవేదిక నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం...

**15 అంశాలకు మెరిట్ సభ్యుల ఆమోదం...**
**2 14 అంశాలపై 12 మంది వార్డు సభ్యులు అభ్యంతరం...**
**మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య అనిల్**
**మున్సిపల్ వైస్ చైర్మన్ గడ్డమీది పవన్**
**మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి**



కోరుట్ల సెప్టెంబర్ 30 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం కౌన్సిలర్ అత్యవసర సమావేశం మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య అనిల్ అధ్యక్షతన ఇట్టి సమావేశంలో 15 అంశాలను పొందుపరచగా అందులో 15 అంశాలను మెజారిటీ కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు కానీ అంశం నెంబర్ 2 14 లను 12 మంది కౌన్సిల్ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు ఇట్టి సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య అనిల్ వైస్ చైర్మన్ గడ్డమీది పవన్ మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి టి పి ఓ ఏ ప్రవీణ్ కుమార్ శివకుమార్ టిపిఎస్ రమ్య ఏఈ జయలక్ష్మి టి అరుణ్ కుమార్ వివిధ వార్డుల కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# నిధిల కేటాయింపులో ప్రతిపక్ష నేతలకు మొండిచేయి...



కోరుట్ల సెప్టెంబర్ 30 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మున్సిపల్ సమావేశ మందిరంలో సోమవారం జరిగిన అత్యవసర సమావేశంలో అందరి కౌన్సిలర్లకు సమన్యాయం జరగాలని నిధులు అన్ని వార్డులకు సమానంగా ఇవ్వాలని కోరుతూ మున్సిపల్ చైర్పర్సన్ కు కమిషనర్ కు వైస్ చైర్మన్ కు వినతి పత్రాన్ని అందజేసిన భారతీయ జనతా పార్టీ భారత రాష్ట్ర సమితి పార్టీలకు చెందిన కౌన్సిలర్లు అలాగే కోరుట్లలో ఏర్పాటు చేయబోయే జువ్వాడి రత్నాకర్ రావు విగ్రహానికి అందరు కౌన్సిలర్లు ఆమోదం తెలిపారు అవసరమైతే తమ వంతు భాగం కూడా రత్నాకర్ రావు విగ్రహానికి అందజేస్తామని రత్నాకర్ రావు విగ్రహ ఏర్పాటులో తామంతా కూడా భాగస్వాములమవుతామని భారతీయ జనతా పార్టీ భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు తెలిపారు జువ్వాడి రత్నాకర్ రావు కోరుట్ల పట్టణానికి చేసిన సేవలు మరువలేనివని వారి విగ్రహానికి బిజెపి బిఆర్ఎస్ నాయకుడు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు ప్రతి వార్డులలో సమానమైన నిధులు కేటాయించి కోరుట్ల పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు గత సమావేశంలో పోగుల ఉమారాణి దాసరి సునీత మోలిమూరి అలేఖ్య ల వార్డులకు కేటాయించిన 30 లక్షల నిధులు యధావిధిగా అవార్డులలో కేటాయించాలని కోరారు సోమవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో కేవలం 20 వార్డులకే నిధులు పెట్టడం ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు లకు ఇట్టి విషయాలు తెలవదని మేము అనుకుంటున్నామని తెలిస్తే వారు అన్ని వార్డులను వారు సమానంగా చూస్తారని అనుకుంటున్నామన్నారు

# సఫాయి మిత్ర సురక్ష సివిర్...





కోరుట్ల సెప్టెంబర్ 30 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవ సఫాయిమిత్ర సురక్ష సివిర్ లొ భాగంగా పారిశుధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను అందించారు ఈ కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ కార్మికులకు వచ్చే పీఎఫ్ ఈఎస్ఐ ఇన్సూరెన్స్ స్కీం ల గురించి వివరించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి మెడికల్ ఆఫీసర్ హెల్త్ సూపర్వైజర్ ధనుంజయ్ ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ మహేష్ ఇతర ఆరోగ్య సిబ్బంది మున్సిపల్ సిబ్బంది పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

## ఉత్తమ్ కుమార్ రెడ్డిని పరామర్శించిన జువ్వాడి నర్సింగరావు



కోరుట్ల సెప్టెంబర్ 30 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి ఆదివారం మృతి చెందగా సోమవారం ఉత్తమ్ కుమార్ రెడ్డి నివాసానికి వెళ్లి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని పరామర్శించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు

# మెగా జాబ్ మేళను సద్వినియోగం చేసుకోవాలి

**:జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్**



మహబూబాబాద్ సెప్టెంబర్ 30(వుదయం ప్రతినిధి ):మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఏ.బి ఫంక్షన్ హాల్ లోఅక్టోబర్ 08 న మంగళవారం నాడు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా ఏర్పాటు చేయడం జరుగుతుందని అందుకు సంబంధించిన వాల్ పోస్టర్ ను జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాకు చెందిన నిరుద్యోగ యువతి, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ జాబ్ మేళా థ్రెడ్జ్ ఐటీ గ్రూమింగ్ ఎక్సలెన్స్ వారి సౌజన్యంతో మెగా జాబ్ మేళా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ మెగా జాబ్ మేళాలో సుమారు 40ం కంపెనీలకు పైగా పాల్గొనడం జరుగుతుంది. కనీస వేతనం 12000/- నుంచి మొదలు ఉంటుందని, 10వ తరగతి, ఇంటర్, డిప్లమో, ఐటిఐ, డిగ్రీ, ఎంబీఏ, ఎంసీఏ, బీటెక్ అండ్ ఫార్మసీ మొదలగు విద్యార్హత కలిగిన యువతి, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ తెలిపారు. జాబ్ మేళాకు హాజరయ్యే యువతి, యువకులు వాల్ పేపర్ లోని స్కానర్ ద్వారా స్కాన్ చేస్తే బయోడేటా ఫామ్ ఉంటుంది అందులో ముందస్తు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. మెగా జాబ్ మేళాకు హాజరయ్యే యువతి, యువకులు బయోడేటా ఫామ్ తో పాటు జిరాక్స్ సర్టిఫికెట్స్ తో హాజరుకావాలని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, డిఎస్పీ తిరుపతి రావు, ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాస్, టౌన్ సీఐ దేవేందర్, బయ్యారం సీఐ రవి, రూరల్ సీఐ సరవయ్య, ఎస్.బి సీఐ చంద్రమౌళి, థ్రెడ్జ్ ఐటీ గ్రూమింగ్ ఎక్సలెన్స్ వారు చందర్, సందీప్ పాల్గొన్నారు.

# రెండు లక్షల రుణమాఫీని వెంటనే అమలు చేయాలి...

**రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి...**
**ఇంద్ర పార్క్ వద్ద నిర్వహించిన ధర్నాకు బయలుదేరిన బిజెపి నేతలు...**





కోరుట్ల సెప్టెంబర్ 30 (వుదయం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఇంద్ర పార్క్ వద్ద రైతాంగానికి వెళుతున్న రెండు లక్షల రుణమాఫీ చేపట్టాలని రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని చేపట్టిన ఒకరోజు దీక్ష కార్యక్రమానికి ఆర్మూర్ నుండి కిసాన్ మోర్చా నాయకులు నూతుల శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో భారతీయ జనతా పార్టీ నాయకులు రైతులు హైదరాబాద్ ఇంద్ర పార్క్ బయలుదేరారు ఈ కార్యక్రమంలో నూతల శ్రీనివాస్ రెడ్డి తో పాటు డొంకేశ్వర్ మండల అధ్యక్షులు సురేందర్ ముక్నూరు అధ్యక్షులు సురేష్ ముపెడ గంగారెడ్డి రమేష్ సురేష్ బీజేపీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు తరలి వెళ్లారు

## ఐదు ఇసుక ట్రాక్టర్ లు పట్టుకున్న కోదాడ రూరల్ పోలసులు



కోదాడ సెప్టెంబర్ 30(వుదయం ప్రతినిధి)కొత్తగూడెం మంగళి తండా నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న 5 ట్రాక్టర్లను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి తెలిపారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

మెదక్, ( 2024 సెప్టెంబర్ 30 వుదయం ప్రతినిధి : రామాయంపేట మున్సిపాలిటీలోని 6వ వార్డ్ లో గాయంతి ఎల్లం యాదవ్ గత కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యతో బాధపడుతూ 5 రోజుల క్రిత%శీ% మృతి చెందాడు.

ఇట్టి విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకుడు పుట్టి సందీప్ మృతుడి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘ సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

## బాసర లోని శ్రీ నాగభూషణ విద్యాలయంలో ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు



బాసర సెప్టెంబర్ 30 ( వుదయం ప్రతినిధి) బాసర మండల కేంద్రంలోని స్థానిక శ్రీ నాగభూషణ విద్యాలయంలో సోమవారం ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ముందుగా రంగు రంగుల తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా ముస్తాబు చేశారు. తర్వాత మహిళా ఉపాద్యాయులు అందరూ కలిసి బతుకమ్మలకు ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఆ తర్వాత పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ సులోచన మాట్లాడుతూ పూలను దైవంగా కొలిచే తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ పండుగ అని తెలియజేశారు. మన తెలంగాణలో బతుకమ్మ పండుగను చాలా ఘనంగా జరుపుకుంటారని తెలియజేశారు. తొమ్మిది రోజులు వివిధ రూపాల్లో రోజు ఒక రకం బతుకమ్మలను ముస్తాబు చేసి పూజించడం జరుగుతుందని వివరించారు. ఆ తర్వాత మహిళా ఉపాధ్యాయినులు మరియు విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆ తర్వాత తెలంగాణ లోని ఆడ పడుచులందరికి బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ బతుకమ్మలను దేవాలయం వద్ద గల కోనేరులో నిమర్జనం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జే బాబురావు మరియు వైస్ ప్రిన్సిపాల్ సులోచన ఉపాధ్యాయిని లు మౌనిక, వింధ్య, కవిత, రాధిక, కావేరి, దివ్య, విమలతా,సంతోషం, రజిత, స్వర్ణలత, జ్యోతి, రోష్ణా లు పాల్గొన్నారు.

## ముందస్తు బతుకమ్మ సంబరాలు

### రకరకాల వేషధారణలతో ఆకట్టుకున్న విద్యార్థులు



జగిత్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30 ( వుదయం ):జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్లేట్ హైస్కూల్లో సోమవారం రోజు ముందస్తు బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు రకరకాల పూలతో బతుకమ్మను అలంకరించి వివిధ వేషధారణలతో ఆటపాటలతో అంగరంగ వైభవంగా ముందస్తు బతుకమ్మ పండుగను జరుపుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపల్ స్వప్న మాట్లాడుతూ బతుకమ్మ' పండుగను తెలంగాణా రాష్ట్రంలో ఆశ్వయుజ మాస శుద్ధ పాడ్యమి నుండి తొమ్మిది రోజుల పాటు ఆడబిడ్డలు పెద్ద ఎత్తున ఎంతో ఆప్యాయతతో జరుపుకుంటారు. ఈ బతుకమ్మ (గౌరి) పండుగ లేదా సద్దుల పండుగ దసరాకి రెండు రోజుల ముందు వస్తుంది.తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత బతుకమ్మను రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ స్వప్న తల్లిదండ్రులకు పోషకులకు ఉపాధ్యాయులకు విద్యార్థిని విద్యార్థులకు ముందస్తు బతుకమ్మ దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జగన్మోహన్ రెడ్డి, డైరెక్టర్లు తిరుపతిరెడ్డి , రాజ్యలక్ష్మి, ఇంచార్జ్ మల్లికార్జున్ మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల ధర్మసాగర్ లో ఫ్రెషర్స్ డే

ధర్మసాగర్ వుదయం ప్రతినిధి 2024 సోమవారం 30ప్రభుత్వ జూనియర్ కళాశాల ధర్మసాగర్ లో ఫ్రెషర్స్ డే ,బత్కమ్మ దుస్తుల పంపినీ వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర జాయింట్ కమిషనర్ శ్రీమతి ఎడ్ల శ్రీలీల విచ్చేయడం జరిగింది. శ్రీలీల మాట్లాడుతూ సమాజాన్ని ఒక తోపు తోయడానికి చదువు ముఖ్య సాధనమని అన్నారు.భవిష్యత్ లో ఏమీ కావాలన్న ఇంటర్ దశలోనే నిర్ణయించుకోవాలని ,లక్ష్యం సాధించే వరకు మేల్కొని ఉండాలని ,నిత్య సాధన చేయాలని సూచించారు.తల్లిదండ్రుల ,సమాజం పెట్టుబడితో మనం చదువుకుంటున్నామని ,ఈ విషయాన్ని గుర్తెరిగి క్రమశిక్షణతో భాద్యతతో విద్యార్థులు మసులుకోవాలని కోరారు .ఇంటి పనులు ,ఆటల శ్రమతో శరీరము ,ఆలోచన ప్రశ్న అధ్యయనం రాయడంతో మెదడు వికాసం చెందుతాయని కావున శ్రమను ప్రేమించడం జీవిత ప్రధాన లక్ష్యం కావాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగాలు సామాజిక హెూదాను ,రాజ్యాంగ లక్ష్యాలను ప్రజలకు చేరువ చేసే అవకాశాన్ని కల్గిస్తాయని అన్నారు .గృహిణిగా ఉంటూ దూర విద్య ద్వార డిగ్రీలు చదువుకుని ఎన్నొన్నో అవరోధాలను ప్రతికూలతలను అధిగమించి గ్రూప్ వన్ పరీక్ష లో నెగ్గి జాయింట్ కమీషనర్ గా ఎదిగిన తీరును విద్యార్థులకు చెప్పి ఉత్తేజపర్చారు .ప్రభుత్వ విద్యా సంస్థల నుండి వచ్చిన



వారు ఉత్తమ పాలకులుగా అధికారులుగా ఉంటున్నారని అన్నారు. కళాశాలను కుటుంబంగా భావించి విద్యార్థుల ప్రగతి కోసం ప్రిన్సిపాల్ అస్నాల శ్రీనివాస్ చేస్తున్న కృషి రాష్ట్రంలో ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు .ఈ కార్యక్రమంలో

ప్రిన్సిపాల్ అస్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ ఇంటర్ విద్య కోసం ధర్మసాగర్ కళాశాలను ఎంచుకున్న విద్యార్థులను అభినందించారు .విద్యార్థులు తమ చేతుల్లో ఎదగాలనే తపన నైపుణ్యాలు ఉన్న అధ్యాపక బృందం ,దేశ సేవ కోసం యన్.సి.సి ,సమాజ సేవ కోసం యన్. యస్. యస్ యూనిట్స్ ఉన్నాయని వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు .ఎలా ఎదగాలో ,ఎదిగిన తర్వాత సమాజానికి తిరిగి చెల్లించడం కోసం ఎలా పని చేయాలో అనే అంశానికి ఉ త్తేజ నమూనా శ్రీలీల అన్నారు .

తెలంగాణ ఆడబిడ్డల ఆత్మ బత్కమ్మ పండుగ సందర్భంగా జాయింట్ కమీషనర్ శ్రీలీల అందించించిన 50 వేలు విలువగల దుస్తులను బాలికలకు పంపిణీ చేశారు .శ్రీలీల ను ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం ఘనంగా సత్కరించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యగేయాలు పాటలతో కూడిన సాంస్కృతిక విభావరిని నిర్వహించారు .

ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అజామ్, బాబూరావు, వెంకట్, ప్రభాకర్, గోపాలకృష్ణ, గణేష్, మంజుల, సదానందం, లావణ్య, ముత్తయ్య, రాజేందర్, చంద్ర శేఖర్, రవి, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారుల సేవలు స్ఫూర్తివంతం.

**పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఆకాంక్ష జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్**





జగిత్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30( వుదయం ): విధి నిర్వహణలో అందరి మన్ననలు అందుకొని పదవీ విరమణ పొందుతున్న ఏ.ఎస్.ఐ వాలి బెగ్, హెడ్ కానిస్టేబుల్ రాజయ్య లను శాలువా,పులమాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అందజేసినారు.సోమవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జరిగిన పదవీ విరమణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎస్పీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ.. ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం ఎంతో గర్వకారణమన్నారు. ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పదని అన్నారు. విజయవంతంగా సర్వీస్ పూర్తి చేసిన అధికారుల సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వారి అనుభవం, సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తివంతంగా నిలుస్తాయని చెప్పారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షినారు.అనంతరం పదవి విరమణ పొందిన అధికారులను పోలీసు వాహనంలో ఎక్కించి పోలీస్ బ్యాండ్ తో ఘనంగా వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (ఈ అర్) భీమ్ రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు కిరణ్, వేణు, సి సి ఎస్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన గురుకుల విద్యార్థులు



లక్షెట్టిపేట సెప్టెంబర్ 30: (వుదయం ప్రతినిధి):అండర్ 14 అండర్ 17 బాలికల విభాగాలకు సంబంధించి రెజ్లింగ్ కుస్తీ పోటీల కోసం రాష్ట్రస్థాయి కోసం జరిగిన సెలక్షన్స్ లో లక్షెట్టిపేట తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలకు సంబంధించిన ముగ్గురు బాలికలు ఎంపికైనట్టు ప్రిన్సిపల్ కె. రమా కల్యాణి తెలిపారు. అండర్ 14 విభాగానికి సంబంధించి ఒక్క బాలిక..భువనేశ్వరి, అండర్ 17 విభాగానికి సంబంధించి ముగ్గురు బాలికలు..పావని, హారిక, అనుశ్రీ లు ఎంపికైనట్టు ప్రిన్సిపల్ తెలియజేశారు.

సోమవారం జరిగిన జోనల్ స్థాయి సెలక్షన్స్ స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల లక్షెట్టిపేటలో నిర్వహించగా, తమ పాఠశాలకు చెందిన పై ముగ్గురు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్టు ప్రిన్సిపల్ ప్రకటించారు. పాత ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జోన్ గా ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల్ మరియు నిర్మల్ నుండి సుమారు 100 మంది విద్యార్థినులు ఈ సెలక్షన్స్ లో పాల్గొనగా, అందులో తమ పాఠశాలకు సంబంధించిన ముగ్గురు ఉండడం విశేషంగా పేర్కొన్నారు.. సెలక్షన్స్ లో ఎంపికైన విద్యార్థులు ఉమ్మడి మహబూబ్నగర్ – నారాయణ పేట జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారు అని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ ఫణి రాజా తెలిపారు. ఈ సెలక్షన్స్ నిర్వహణ లో పీడీలు తిరుపతి, సాంబమూర్తి, నామ్ దేవ్, పీఈటీలు రాజేశ్, మమత, మహేష్ లు సహకరించారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన గురుకుల పాఠశాల విద్యార్థినులను కళాశాల వైస్ ప్రిన్సిపల్ కె. మహేశ్వర రావు, జూనియర్ వైస్ ప్రిన్సిపల్ కె. శ్రీలత పాఠశాల పిఈటి ఎం. మమత తదితరులు అభినందించారు.

## ఝరి బి గ్రామానికి చెందిన యువకుడు తమ్మల్వాడ్ సాయినాథ్ డీఎస్సీ ఫలితాలలో ప్రభంజనం

**గ్రామస్తులు యువకులు పలువురు అభినందనలు తెలిపారు .**



నిర్మల్ జిల్లా తానూర్ మండలం సెప్టెంబరు 30 వుదయం విలేఖరి మండలంలోని ఝరి బి గ్రామానికి చెందిన తమ్మల్వాడ్ సాయినాథ్ ఈరోజు డీఎస్సీ ఫలితాలు విడుదల కావడంతో ఎస్ జి టి ఉపాధ్యాయులుగా నియమితులయ్యారు. అతను వ్యవసాయం పని చసుకుంటూ ఒక ఉపాధ్యాయునిగా ఉద్యోగం కొట్టాలని కల ఈరోజు నెరవేరిందిని తమ్మల్వాడ్ సాయినాథ్ అన్నారు గ్రామస్తులు యువకులు పలువురు అయనను అభినందించారు

## పట్టు పురుగుల పెంపకం పై రైతులకు అవగాహన సదస్సు



జన్నారం,సెప్టెంబర్ 30(వుదయం విలేకరి) పట్టుపురుగుల పెంపకంపై రైతులకు సెరికల్చర్ అధికారులు అవగాహన సదస్సు నిర్వహించారు. మండలంలోని పోనకల్ పట్టణంలో గల రైతు వేదికలో సోమవారం రోజున ఉదయం పలువురు రైతులకు పట్టు పరిశ్రమ శాఖ రీజినల్ డైరెక్టర్ శైలజ అవగాహన చేపట్టారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు పట్టు పురుగుల పెంపకం పై ఆసక్తిని పెంచుకోవాలని,పట్టు పరిశ్రమతో రైతులకు మేలు జరుగుతుందని,మార్కెట్లో పట్టుకు మంచి డిమాండ్ ఉందని,మనదేశంలో పట్టు ఉత్పత్తి లేక విదేశాల నుండి దిగుమతి చేసుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పట్టు పరిశ్రమ శాఖ అధికారి పార్వతి,సైంటిస్టులు డాక్టర్ వినోద్ కుమార్ యాదవ్,టెక్నికల్ ఆఫీసర్ డాక్టర్ రాఘవేంద్ర,ఎన్ఓ సురేందర్,సెంట్రల్ సేరి కల్చర్ అధికారులు,పలువురు రైతులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి కరాటే పోటీల్లో బంగారు పతకాలు సాధించిన 'లిటిల్ ఫ్లవర్' విద్యార్థులు.



బాల్కొండ సెప్టెంబర్ 30.(వుదయం–ప్రతినిధి).భారత్ షోటో కాన్ ర్యూ కరాటే డు ఫెడరేషన్ ఇండియా వారు ఆదివారం 29/ 9/ 2024 రోజున హైదరాబాదులోని బంజారాహిల్స్ లో నిర్వహించిన నేషనల్ లెవెల్ ఓపెన్ టు ఆల్ స్టాల్ కరాటే మరియు కుంగ్ ఫూ ఛాంపియన్ షిప్ 2024 కరాటే పోటీల్లో భీంగల్ పట్టణానికి చెందిన లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ విద్యార్థులు విజయ దుందుభి మ్రోగించి బంగారు పథకాలు సాధించారు. కాటా విభాగం అండర్ 11 కేటగిరిలో జి. అజంత ప్రియ,కె నవ్యశ్రీ, ఎస్ మోక్షిత,సిహెచ్ లాస్య శ్రీ, జి రసజ్ఞ,సిహెచ్ ప్రహర్షిత,జి కృతిక,డి బాలస్వామి, పి శ్రీహర్ష, రుశ్విత్, బి హార్దిక్,ఓ మణికంఠ, డి చందు మరియు ఎన్. గౌరవ్ లు బంగారు పతకాలు సాధించగా వెపన్ విభాగం అండర్ 12 కేటగిరిలో ఎస్ మోక్షిత, జి రసజ్ఞ,కే నవ్యశ్రీ మరియు జి అజంతప్రి య లు కూడా బంగారు పతకాలు సాధించారు టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ కే విశ్వేశ్వర్, అన్సార్ అలీ వీరికి బంగారు పథకాలు అందించారు. వీరిని పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ షఫీ పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ సనా ప్రిన్సిపాల్ రాధాకృష్ణన్ నాయర్,కరాటే మాస్టర్ టి సురేష్ కుమార్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రకాష్ మరియు పాఠశాల సిబ్బంది అభినందించారు.

## నిజాంసాగర్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



నిజాంసాగర్ సెప్టెంబర్ 30 (వుదయం ప్రతినిధి): నిజాంసాగర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను కామారెడ్డి జిల్లా ఎస్పీ సింధు శర్మ సోమవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆమె పోలీస్ స్టేషన్ లోని రికార్డులను తనిఖీ నిర్వహించడమే కాకుండా రాత్రి వేళలో పకడ్బందీగా పెట్రోల్ నిర్వహించాలని, నిజాంసాగర్ మూడు జిల్లాలకు సరిహద్దు మండల కేంద్రంగా ఉండడంతో పోలీసులు అప్రమత్తంగా ఉండి ఎలాంటి దారి దోపిడీలు హత్యలు దొంగతనాలు జరగకుండా పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. అదేవిధంగా వ్యాపార దుకాణ సముదాయాల్లో ప్రతి ఒక్క యజమాని సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా వారికి అవగాహన కల్పించాలని ఆదేశించారు. అదేవిధంగా మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ డి.ఎస్.పి సత్యనారాయణ, నిజాంసాగర్ ఎస్సై సుధాకర్ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బొజ్జ తారకం, విజయ భారతి లకు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే నాయిని



హనుమకొండ, సెప్టెంబరు 30(వుదయం జిల్లా ప్రతినిధి) : వరంగల్ ప్రెస్ క్లబ్ లో జరిగిన ప్రజా హక్కుల నేత, హైకోర్టు, సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది అమరుడు బొజ్జ తారకం 8వ వర్ధంతి సభలో పాల్గొని తారకం, ఇటీవలే పరమాపదించిన తారకం సతీమణి, తెలుగు అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ గా సేవలందించిన కీ శే విజయభారతి చిత్రపటానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి నివాళులు అర్పించారు.భార్య భర్తలు ఇద్దరు కూడా సమాజ హితంకోసమే పనిచేసారని అన్నారు. పౌర హక్కుల ఉద్యమాల్లో ఎంతో క్రియాశీలంగా పాల్గొంటున్న తారకం కు రాజకీయ నాయకుడిగానే కాకుండా రచయితగా కూడా మంచి పేరుందని తెలిపారు.అంబేద్కర్ ఆశయాలను కొనసాగించిన గొప్ప నేతగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో ఆర్ పి ఐ రాష్ట్ర అధ్యక్షులు జన్ను సాంబయ్య, ప్రధాన కార్యదర్శి అంకెశ్వరపు రమేష్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు శ్రీరాముల పైడి తదితరులు పాల్గొన్నారు. అనంతరం హనుమకొండ పట్టణంలోని 8వ డివిజన్ కాకతీయ కాలనీ పేస్ కీ చెందిన కీ. శే కర్మకొండ గోపాలస్వామి ఇటీవలే మరణించగా నేడు వారి చిత్రపటానికి నివాళీలు అర్పించి, బాధిత కుటుంబ సభ్యులను పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.